# భారత్‌లో సింధు.. టిబెట్‌లో సింహపు నోరు

గ్రూప్స్ ప్రత్యేకం
జనరల్ స్టడీస్



1. కింది వాటిలో కైలాస పర్వతం నుంచి ఉద్భవించిన నదులు ఏవి?
 1. సింధు 2. బ్రహ్మపుత్ర
 3. కర్నాలి 4. సట్లెజ్
 సరైన సమాధానాన్ని ఎంచుకోండి?
 ఎ) 1, 4 బి) 1, 3, 4
 సి) 2, 3, 4 డి) పైవన్నీ
 **సమాధానం: డి**

**వివరణ:** కైలాస పర్వతం హిమాలయాల ఉత్తర ప్రాంతంలో పశ్చిమ టిబెటన్ పీఠభూమిలో ఉంది. బోన్ (ఒక టిబెట్ మతం), బౌద్ధ, హిందూ, జైన మతాలు ఈ పర్వతాన్ని పవిత్రస్థలంగా భావిస్తాయి. హిందూ మతంలో ఇది శివుని నివాసంగా, శాశ్వత ఆనందానికి నిలయంగా భావిస్తారు. ఈ పర్వతం టిబెట్‌లోని మానస సరోవరానికి, రాక్షసతాల్ సరస్సుకు సమీపంలో ఉంది.

- కైలాస పర్వతం నుంచి నాలుగు నదులు ఉద్భవించాయి. సింధు, బ్రహ్మపుత్ర, కర్నాలీ, సట్లెజ్. అందువల్ల, ఎంపిక డి సరైనది.
- నదుల (Rivers) గురించి అధ్యయనం చేసే శాస్త్రాన్ని 'పొటమాలజీ' అని అంటారు. ఏటా మార్చి 22న ప్రపంచ నీటి దినోత్సవాన్ని (World Water Day) నిర్వహిస్తారు. సెప్టెంబర్ చివరి ఆదివారం ప్రపంచ నదుల దినోత్సవాన్ని జరుపుకొంటారు.
- బ్రహ్మపుత్ర నదికి వివిధ పేర్లున్నాయి. టిబెట్‌లో త్సాంగ్‌పో అని, అరుణాచల్‌ప్రదేశ్‌లో దిహంగ్ అని, అసోంలో బ్రహ్మపుత్ర అని, బంగ్లాదేశ్‌లో 'జమున' అని పిలుస్తారు. గంగానదితో కలిసిన తర్వాత 'పద్మానది'గా వ్యవహరిస్తారు.
- బ్రహ్మపుత్ర నది కైలాస శిఖరాల్లో జన్మించిన తర్వాత తూర్పు దిశగా టిబెట్ ప్రాంతం నుంచి ప్రవహిస్తూ నామ్చాబార్వా శిఖరం వద్ద దక్షిణ దిశగా ప్రయాణించి భారతదేశంలోకి ప్రవేశిస్తుంది. అక్కడి నుంచి అరుణాచల్‌ప్రదేశ్, అసోం రాష్ట్రాల మీదుగా ప్రవహిస్తూ 'ధుబ్రి' వద్ద బంగ్లాదేశ్‌లోకి ప్రవేశిస్తుంది. అక్కడ కొంతదూరం ప్రవహించి 'గేలుండే' వద్ద గంగానదితో కలుస్తుంది. చివరికి బంగాళాఖాతంలో కలిసేటప్పుడు ప్రపంచంలోనే అతిపెద్ద డెల్టా అయిన సుందర్‌బన్‌ను ఏర్పరుస్తుంది. దీని ప్రధాన ఉపనదులు లోహిత్, దిహంగ్.
- టిబెట్ ప్రాంతంలో సింధూ నదిని 'సింగి-జంబన్' అని పిలుస్తారు. అంటే 'సింహపు నోరు' అని అర్థం. ఇది భారతదేశంలో ఒక్క జమ్మూ కశ్మీర్ రాష్ట్రం మీదుగానే ప్రవహిస్తుంది. దీని ఉపనదులు మాత్రం హిమాచల్‌ప్రదేశ్,హరియాణా, పంజాబ్ రాష్ట్రాల మీదుగా ప్రవహిస్తాయి.
- సట్లెజ్ నది టిబెట్‌లోని రాకీస్ సరస్సు వద్ద పుట్టి అక్కడి నుంచి ధౌలాధర్, జస్కర్ పర్వతాల మీదుగా ప్రవహిస్తూ షిప్కిలా కనుమ వద్ద హిమాచల్‌ప్రదేశ్‌లోకి ప్రవేశిస్తుంది. చివరికి పాకిస్థాన్‌లోని 'మైదాన్‌కోట్' వద్ద సింధూ నదిలో కలుస్తుంది. దీని మొత్తం పొడవు 1450 కి.మీ. అయితే భారతదేశంలో ఇది ప్రవహించే దూరం మాత్రం 1050 కి.మీ. భారతదేశంలో ప్రవహించే సింధూ నది ఉపనదుల్లో ఇదే పెద్దది. ఈ నదిపైనే దేశంలోకెల్లా ఎత్తయిన, పెద్ద ఆనకట్ట 'భాక్రానంగల్'ను నిర్మించారు. ఈ నదిని శతద్రు లేదా సతుద్రి అని కూడా పిలుస్తారు.

2. పార్లమెంటరీ ప్రభుత్వానికి సంబంధించి కింది వాటిని పరిగణించండి.
 1. క్యాబినెట్ ప్రభుత్వం
 2. జవాబుదారీ ప్రభుత్వం
 3. వెస్ట్‌మినిస్టర్ ప్రభుత్వ రూపం
 పైన వాటిలో పార్లమెంటరీ ప్రభుత్వాన్ని ఏ పేరుతో పిలుస్తారు?
 ఎ) ఒకటి బి) రెండు
 సి) పై మూడూ డి) ఏదీకాదు
 **సమాధానం: సి**

**వివరణ:** ఐవర్ జెన్నింగ్స్ పార్లమెంటరీ వ్యవస్థను 'క్యాబినెట్ వ్యవస్థ' అని పిలిచారు. ఎందుకంటే దానిలో అధికారానికి కేంద్ర బిందువు మంత్రి వర్గం. పార్లమెంటరీ ప్రభుత్వాన్ని 'జవాబుదారీ ప్రభుత్వం' అని కూడా పిలుస్తారు. ఎందుకంటే అందులో క్యాబినెట్ (నిజమైన కార్యనిర్వాహక వర్గం) పార్లమెంటుకు జవాబుదారీగా ఉంటుంది. వారి పదవీకాలం పార్లమెంటు విశ్వాసం ఉన్నంత వరకు మాత్రమే ఉంటుంది. పార్లమెంటరీ వ్యవస్థకు దారితీసిన బ్రిటిష్ పార్లమెంట్ ఆవిర్భావం తర్వాత దీన్ని 'వెస్ట్‌మినిస్టర్ మోడల్ ఆఫ్ గవర్నమెంట్' అని కూడా పిలుస్తారు. అందువల్ల ఎంపిక (సి) సరైన సమాధానం.

- సుప్రీంకోర్టు 1973లో కేశవానంద భారతి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ కేసులో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం రాజ్యాంగ మౌలిక స్వరూప లక్షణంగా పేర్కొన్నది. పార్లమెంటరీ ప్రభుత్వాలు బ్రిటన్, భారత్, కెనడా, జపాన్, ఆస్ట్రేలియా లాంటి దేశాల్లో ఉన్నాయి.

3. 'గ్రే జోన్ కార్యకలాపాలు' అనే పదం దేనితో ముడిపడి ఉంది?
 ఎ) అణ్వాయుధాల వ్యాప్తిని నిరోధించటం
 బి) ఉష్ణమండల తుఫానుల ముందస్తు హెచ్చరిక వ్యవస్థ సి) సైబర్ వార్‌ఫేర్
 డి) పోషకాహార లోపాన్ని నివారించడానికి వ్యూహాత్మక జోక్యం **సమాధానం: సి**

**వివరణ:** అంతర్జాతీయ సంబంధాల్లో ఇటీవల కాలంలో విస్తృతంగా ప్రచారంలో ఉన్న పదం గ్రే జోన్ వార్‌ఫేర్. అంతర్జాతీయ భద్రతకు ఇది సవాలుగా నిలుస్తుంది. గ్రే-జోన్ అనే పదాన్ని యునైటెడ్ స్టేట్స్ స్పెషల్ ఆపరేషన్స్ కమాండ్ రూపొందించి 2015 శ్వేతపత్రంలో ప్రచురించింది.

- గ్రే జోన్ వార్‌ఫేర్ అనేది శాంతికి, యుద్ధానికి మధ్య జరిగే ఒక సంఘర్షణాత్మక రూపం.
- యుద్ధం రూపంలో ఇది పైకి కనిపించకుండా, అంతర్గతంగా, వివిధ రూపాల్లో యుద్ధం జరిపే ఓ విధానం.
- విరోధి భావం కలిగిన దేశాలు సంప్రదాయ సైనిక ప్రతిస్పందనను ప్రేరేపించకుండా, వ్యూహాత్మక లక్ష్యాలను సాధించడానికి అనేక అసాధారణమైన వ్యూహాలను ఉపయోగిస్తాయి. ప్రధానంగా సైనికేతర మానవ కార్యకలాపాల ద్వారా జరిపే ప్రక్రియ.
- నేటి ఆధునిక యుగంలో, అణు యుగంలో, సంప్రదాయ యుద్ధాల వల్ల విపరీతమైన ఆర్థిక భారం, పరిస్థితులు మరింత దిగజారే ప్రమాదం చాలా తీవ్రంగా ఉంటుంది. ఆధునిక యుగపు ప్రచ్ఛన్న యుద్ధ నూతన రూపంగా గ్రే జోన్ వార్‌ఫేర్ ను పేర్కొనవచ్చు. గ్రే జోన్ వార్‌ఫేర్ సూక్ష్మ, రహస్య స్వభావంతో ఉంటుంది.

**గ్రే జోన్ వార్‌ఫేర్‌లో ఉపయోగించే వ్యూహాలు**

**సైబర్ ఆపరేషన్స్:** లక్ష్య వ్యవస్థల్లోకి చొరబడటానికి, అంతరాయం కలిగించడానికి లేదా సమాచారాన్ని తారుమారు చేయడానికి సైబర్ సామర్థ్యాలను ఉపయోగిస్తారు. కీలకమైన మౌలిక సదుపాయాలపై సైబర్ దాడులు, గూఢచర్యం లాంటివి ఇందులో ఉపయోగించే సాధారణ వ్యూహాలు.

**సంప్రదాయేతర యుద్ధతంత్రం:** సంప్రదాయేతర సైనిక బలగాల వినియోగం ద్వారా గెరిల్లా యుద్ధం, విధ్వంసం లేదా అసమాన దాడులు వంటి సంప్రదాయేతర సైనిక వ్యూహాలను ఉపయోగించడం అక్రమ యుద్ధంలో ఒక భాగం.

**వ్యూహాత్మక న్యాయ, దౌత్య వ్యూహాలు:** చట్టపరమైన లేదా దౌత్యపరమైన సందిగ్ధతలను ఉపయోగించుకోవడం, అంతర్జాతీయ సంస్థలను ఉపయోగించడం లేదా ప్రపంచ వేదికపై లక్ష్యంగా చేసుకున్న దేశ స్థితిని తగ్గించడానికి పొత్తులను తారుమారు చేయడం.

**తప్పుడు సమాచార ప్రచారాలు:** సమాచారాన్ని తారుమారు చేయడం, తప్పుడు కథనాలను వ్యాప్తి చేయడం గ్రే జోన్ యుద్ధంలో కీలక పాత్ర పోషిస్తుంది. తప్పుడు ప్రచారాలతో విభేదాలను సృష్టించడం, అసమ్మతిని పెంచి పోషించటం, ప్రజల అభిప్రాయాన్ని వారికి కావలసిన విధంగా ప్రభావితం చేయడం, బహిరంగ సైనిక చర్యలకు దిగకుండా రాజకీయ వ్యవస్థలను అస్థిరపరచడం లక్ష్యంగా ఉంటుంది.

**ఆర్థిక ఒత్తిడులు:** ఆంక్షలు, వాణిజ్య పరిమితులు, ఆర్థిక అవకతవకలు వంటి ఆర్థిక సాధనాలను తరచుగా విరోధులను బలవంతం చేయడానికి, ఒత్తిడి చేయడానికి ఉపయోగిస్తారు. ఈ చర్యలు దేశ స్థిరత్వం, శ్రేయస్సుపై చాలా విస్తృతమైన పరిణామాలను కలిగి ఉంటాయి.

**ప్రాక్సీ యుద్ధం:** గ్రే జోన్ సంఘర్షణ తరచుగా పరోక్ష లేదా ప్రాక్సీ చర్యలను కలిగి ఉంటుంది. దీనిలో దేశాలు తమ లక్ష్యాలను సాధించడానికి విదేశీ వ్యక్తులకు మద్దతు ఇస్తాయి.

కె.భాస్కర్ గుప్తా
బీసీ స్టడీసర్కిల్,
హైదరాబాద్



## 4. బయోమాస్ ఎనర్జీ అంటే ఏమిటి?

ఎ) మొక్కలు, ఇతర సేంద్రీయ పదార్థాల నుంచి పొందిన సౌరశక్తి పునరుత్పాదక మూలం
బి) ఇది శిలాజ ఇంధనాల నుంచి లభించే పునరుత్పాదక శక్తి వనరు
సి) ఇది అణు విచ్ఛిత్తి నుంచి పొందే శక్తి వనరు
డి) ఇది సౌరశక్తి నుంచి ఉత్పత్తి అయిన విద్యుత్ నుంచి పొందే శక్తి వనరు **సమాధానం: ఎ**

**వివరణ:** ప్రపంచ వ్యాప్తంగా సమృద్ధిగా లభించే బయోమాస్ పునరుత్పాదక శక్తి వనరు. వివిధ సేంద్రీయ వనరుల నుంచి బయోమాస్ అని పిలిచే జీవశక్తిని తయారు చేస్తారు. శక్తి ఉత్పత్తి కోసం జంతువుల వ్యర్థ పదార్థాలు, అటవీ వ్యర్థ పదార్థాలు, వ్యవసాయ వ్యర్థ పదార్థాలను ఉపయోగిస్తారు.

- పెరుగుతున్న శక్తి డిమాండును తీర్చడానికి బయోఎనర్జీ సహాయపడుతుంది. శిలాజ ఇంధనాల వాడకం తగ్గించడం ద్వారా వాతావరణ మార్పుల్లో అసాధారణ మార్పులను కొంతమేరకు నివారించవచ్చు.

**మార్కెట్ వృద్ధి:** గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పునరుత్పాదక ఇంధన వ్యవస్థల మార్కెట్ భారత్‌లో విపరీతంగా పెరగనున్నాయి.

**ఆదాయ కల్పన:** జీవ ఇంధనాలను ప్రత్యామ్నాయ శక్తి వనరుగా స్వీకరించడం ద్వారా రైతుల ఆదాయాన్ని గణనీయంగా పెంచడం, ఉపాధి అవకాశాలను సృష్టించవచ్చు.

**దిగుమతులు తగ్గించడం:** దిగుమతుల ద్వారానే అత్యధికంగా భారతదేశ ఇంధన అవసరాలు తీరుతున్నాయి. ఈ దిగుమతులను తగ్గించడానికి బయోఎనర్జీ తోడ్పడుతుంది. భారతదేశ ఇంధన భద్రత, స్వావలంబనను పెంచుతుంది.

**జీవశక్తిని అందిపుచ్చుకోవడంలో ప్రభుత్వ ప్రయత్నాలు**

- మినిస్ట్రీ ఆఫ్ న్యూ అండ్ రెన్యువబుల్ ఎనర్జీ (ఎంఎన్ఆర్ఈ) 2022 నాటికి 10 గిగావాట్ల స్థాపిత బయోమాస్ విద్యుత్తును సాధించాలని జాతీయ లక్ష్యాన్ని నిర్దేశించింది.
- **జీవ ఇంధనాలపై జాతీయ విధానం:** ఈ విధానం 2030 నాటికి శిలాజ ఆధారిత ఇంధనాలతో జీవ ఇంధనాలను 20% కలపడం లక్ష్యంగా పెట్టుకుంది.

**ఆర్థిక ప్రోత్సాహకాలు:** బయోమాస్ ప్రాజెక్టులకు ఆర్థిక ప్రోత్సాహకాలు, సబ్సిడీలను అందిస్తారు. యంత్రాలు, విడిభాగాలకు కస్టమ్స్, ఎక్సైజ్ సుంకం మినహాయింపు కొన్ని రాష్ట్రాల్లో అమ్మకపు పన్ను మినహాయింపు లభిస్తుంది.




- బయోఎనర్జీ వనరులపై ఆధారపడటం ద్వారా 2050 నాటికి నికర సున్నా ఉద్గారాలను సాధించడానికి భారతదేశం ఒక రోడ్ మ్యాప్‌ను ఆవిష్కరించింది.

**భారతదేశ సామర్థ్యం:** భారతదేశంలో సుమారు 18,000 మెగావాట్ల బయోమాస్ సామర్థ్యం ఉందని అంచనా.

**బయోమాస్ ఆధారిత విద్యుత్ సామర్థ్యం:** ప్రస్తుతం భారత్‌లో 9,868 మెగావాట్ల బయోమాస్ ఆధారిత విద్యుత్ సామర్థ్యం ఉంది.

**ఇథనాల్ బ్లెండింగ్ లక్ష్యం:** 2030 నాటికి పెట్రోల్ (గ్యాసోలిన్)లో ఇథనాల్‌ను 20% కలపాలని భారత్ లక్ష్యంగా పెట్టుకుంది.

**బయోడీజిల్ బ్లెండింగ్ లక్ష్యం:** 2030 నాటికి 20 శాతం బయోడీజిల్‌ను డీజిల్‌తో కలపాలని భారత్ లక్ష్యంగా పెట్టుకుంది.

**బయో ఎనర్జీ రకాలు:** బయోఫ్యూయల్స్, బయోమాస్ పవర్, బయోగ్యాస్, బయోచార్.

### విద్య, ఉద్యోగ సమాచారం

**ఎన్‌పీసీఐఎల్‌లో..**

**న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎన్‌పీసీఐఎల్) పరిధిలోని మద్రాస్ అటామిక్ పవర్ స్టేషన్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 31
- పోస్టులు: సేఫ్టీ సూపర్‌వైజర్, గ్రేడ్-1 అసిస్టెంట్ తదితరాలు
- విభాగాలు: ప్లాంట్ ఆపరేటర్, ఫిట్టర్, ప్లంబర్, వెల్డర్, కార్పెంటర్ తదితరాలు
- దరఖాస్తు: నిర్ణీత నమూనాలో
- చివరితేదీ: జూన్ 3
- వెబ్‌సైట్: www.npcil.nic.co.in

**ఐఐటీలో..**

**ముంబైలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 23
- పోస్టులు: సీనియర్ టెక్నికల్ ఆఫీసర్, అడ్మినిస్ట్రేటివ్ సూపరింటెండెంట్ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: జూన్ 7
- వెబ్‌సైట్: https://www.iitb.ac.in

**డీఆర్‌డీవోలో...**

**డిఫెన్స్ రీసెర్చ్ & డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్‌డీవో)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 14
- పోస్టులు: రీసెర్చ్ అసోసియేట్, జేఆర్ఎఫ్
- విభాగాలు: ఎలక్ట్రానిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, మెకానికల్
- ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
- ఇంటర్వ్యూ తేదీలు: జూన్ 18-21
- వెబ్‌సైట్: www.drdo.gov.in

**ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్**

పోటీ పరీక్షల ప్రత్యేకం

- టెట్,డీఎస్సీ : సైకాలజీ గ్రూప్స్: జన్యుశాస్త్రం కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# ప్రపంచంలోనే పశు సంపద అత్యధికంగా కలిగిన దేశం ఏది?

గ్రూప్స్ ప్రత్యేకం
పాలిటీ



1. భారతదేశంలో ఆయిల్ ఫామ్‌ను అత్యధికంగా సాగు చేస్తున్న రాష్ట్రం ఏది?
 ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కర్ణాటక
 సి) తమిళనాడు డి) ఒడిశా
2. స్వతంత్ర భారతదేశంలో మొదటి పూర్తి స్థాయి బడ్జెట్‌ను ఎప్పుడు ప్రవేశ పెట్టారు.
 ఎ) 2-2-1947 బి) 2-2-1948
 సి) 2-3-1948 డి) 2-3-1949
3. ఆర్‌బీఐ 2022 మార్చి 8న ఫీచర్ ఫోన్ల నుంచి చెల్లింపులు జరిపేందుకు ప్రారంభించిన యూపీఐ పేరు?
 ఎ) యూపీఐ 12 పే
 బి) యూపీఐ 13 పే
 సి) యూపీఐ 123 పే
 డి) యూపీఐ ఫీచర్ పే
4. వరల్డ్ ఎకనామిక్ ఔట్‌లుక్‌ను ప్రచురించేది?
 ఎ) ప్రపంచ బ్యాంకు
 బి) ఐఎంఎఫ్
 సి) వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్
 డి) యూఎన్‌సీటీఏడీ
5. 'Taper Tantrum' అనే పదాన్ని ఏ నేపథ్యంలో ఉపయోగించారు?
 ఎ) భారత్ -చైనా సరిహద్దు వివాదం
 బి) యూఎస్ఏ సంకోచ ద్రవ్య విధానం
 సి) మహమ్మారి మొదటి తరంగం సమయంలో భారత ప్రభుత్వం అనుసరించిన ఆర్థిక విధాన వ్యూహం
 డి) పారిస్ ఒప్పందం కింద కట్టుబడిన ఆర్థిక బదలాయింపునకు అభివృద్ధి చెందిన దేశాలు విముఖత చూపడం
6. 2022-23 కేంద్ర బడ్జెట్ రక్షణ మంత్రిత్వ శాఖకు ఎంత మొత్తం నిధులు కేటాయించారు.
 ఎ) రూ. 132513 కోట్లు
 బి) రూ. 105407 కోట్లు
 సి) రూ. 899107 కోట్లు
 డి) రూ. 525166 కోట్లు
7. భారతదేశంలో మొదటి కరోనా వైరస్ కేసు ఎప్పుడు ఎక్కడ బయటపడింది?
 ఎ) 2020, జనవరి 20- కేరళ
 బి) 2020, మార్చి 15 -తమిళనాడు
 సి) 2020, ఏప్రిల్ 1 -కర్ణాటక
 డి) 2020, ఏప్రిల్ 15- ఆంధ్రప్రదేశ్
8. నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ మిషన్‌ను ఎప్పుడు ప్రారంభించారు?
 ఎ) 2015 బి) 2016
 సి) 2018 డి) 2019
9. బేటీ బచావో, బేటీ పఢావో కార్యక్రమాన్ని అమలు చేసిన మంత్రిత్వ శాఖ?
 ఎ) విద్య బి) మహిళా, శిశు వికాసం
 సి) ఆరోగ్య, కుటుంబ సంక్షేమం
 డి) పైవన్నీ
10. ఆక్వాకల్చర్‌లో భారతదేశ స్థానం?
 ఎ) 1 బి) 2 సి) 4 డి) 5
11. 2011లో జాతీయ ఆదాయంలో వ్యవసాయ రంగం వాటా ఎంత?
 ఎ) 17.2 శాతం బి) 18.9 శాతం
 సి) 21.9 శాతం డి) 27.4 శాతం
12. ప్రణాళిక అనధికార సెలవు అని ఏ ప్రణాళిక కాలాన్ని అంటారు?
 ఎ) 1966-69 బి) 1978-80
 సి) 1990-92 డి) పైవన్నీ
13. భారత ప్రణాళికల వైఫల్యాలేమిటి?
 ఎ) ఆర్థిక శక్తి కేంద్రీకరణను నిరోధించలేకపోవడం
 బి) భూ సంస్కరణల అమల్లో వైఫల్యం
 సి) నల్లధనం తగ్గించలేకపోవడం, పేదరికం, నిరుద్యోగం నిర్మూలనలో వైఫల్యం
 డి) పైవన్నీ
14. భారతదేశంలో మొత్తం శ్రామిక శక్తి సుమారు?
 ఎ) 52 కోట్లు బి) 55 కోట్లు
 సి) 62 కోట్లు డి) 68 కోట్లు
15. ఆర్థికాభివృద్ధి అనేది ఆర్థిక వృద్ధి కంటే?
 ఎ) విస్తృత భావన
 బి) సంకుచిత భావన
 సి) ఎ, బి డి) పైవేవీకావు
16. అపరిమిత శ్రామిక సప్లయ్ సిద్ధాంతాన్ని ప్రతిపాదించినది ఎవరు?
 ఎ) ఆర్థర్ లూయిస్ బి) నెల్సన్
 సి) లెబన్‌స్టెయిన్ డి) మిర్థాల్
17. సప్లయి తన డిమాండ్‌ను తానే సృష్టించకుంటుందనే వాక్యం ఏ సూత్రానికి చెందినది?
 ఎ) సే మార్కెట్ సూత్రం
 బి) గ్రేషం సూత్రం
 సి) ఎ, బి డి) ఏదీకాదు
18. జీఎస్టీ కౌన్సిల్‌కు చైర్మన్ ఎవరు?
 ఎ) ప్రధాన మంత్రి
 బి) రాష్ట్రాల ఆర్థిక మంత్రుల్లో ఒకరు
 సి) కేంద్ర ఆర్థిక మంత్రి
 డి) కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శి
19. ఏ రెండు రంగాల సమాహారం జాతీయాదాయంగా చెపుతారు?
 ఎ) ప్రైవేట్, గృహ రంగాలు
 బి) వ్యవసాయ, పారిశ్రామిక
 సి) పారిశ్రామిక, సేవారంగాలు
 డి) ప్రభుత్వ ప్రైవేట్ రంగాలు
20. కింది వాటిలో ఏది సరికాని ఆధార సంవత్సరం?
 ఎ) 1948-49 బి) 1993-94
 సి) 2004-05 డి) 1998-99
21. బదిలీ చెల్లింపులు అంటే?
 ఎ) ఒక వ్యక్తి నుంచి మరొక వ్యక్తికి బదిలీ చేసే ఆదాయం
 బి) ఒక వృత్తి నుంచి మరొక వృత్తికి బదిలీ అయినపుడు పొందే ఆదాయం
 సి) ప్రభుత్వం నుంచి ప్రజలకు ఉచితంగా లభించేది
 డి) ప్రజల నుంచి ప్రభుత్వానికి చెల్లించేవి
22. భూమిపై పుట్టే ప్రతి బిడ్డ ఒక అభివృద్ధి కారకం అని వ్యాఖ్యానించిన వారు?
 ఎ) మాల్థస్ బి) ఎడ్విన్ కానన్
 సి) కారల్‌మార్క్స్ డి) రాబిన్స్
23. మొత్తం ప్రపంచ జనాభాలో స్త్రీ, పురుష నిష్పత్తి 2001లో 986గా ఉంది. అయితే 2011 గణాంకాల ప్రకారం అది ఎంతకు తగ్గింది?
 ఎ) 983 బి) 984
 సి) 985 డి) 980
24. ఏ సంవత్సరంలో భారత ప్రభుత్వం గర్భ నిరోధక మాత్రల పంపిణీ కార్యక్రమం ప్రారంభించింది?
 ఎ) 1966 బి) 1967
 సి) 1968 డి) 1969
25. భారతదేశంలో దారిద్ర్యరేఖను అంచనావేయడానికి అనుసరించే పద్ధతి
 ఎ) పెట్టుబడి పద్ధతి
 బి) మూలధన పద్ధతి
 సి) మానవ పద్ధతి
 డి) ఆదాయ పద్ధతి
26. చాయిస్ ఆఫ్ టెక్నిక్స్ గ్రంథ రచయిత ఎవరు?
 ఎ) ఆమర్త్యసేన్ బి) గున్నార్ మిర్థాల్
 సి) గౌరవదత్ డి) శామ్యూల్‌సన్
27. భారతదేశంలో పేదరికాన్ని అంచనా వేసే అధికార సంస్థ ఏది?
 ఎ) ప్రణాళిక సంఘం బి) సీఎస్‌వో
 సి) నీతి ఆయోగ్ డి) ఏవీకావు
28. భారత ప్రభుత్వం జాతీయ వృద్ధుల విధానాన్ని ప్రకటించిన సంవత్సరం?
 ఎ) 1979 బి) 1989
 సి) 1999 డి) 2009
29. ఏ అర్థశాస్త్రానికి చేసిన సేవలకు నోబెల్ బహుమతిని అమర్త్యసేన్ పొందారు?
 ఎ) సూక్ష్మ అర్థశాస్త్రం
 బి) స్థూల అర్థశాస్త్రం
 సి) సంక్షేమ అర్థశాస్త్రం
 డి) నూతన సంక్షేమ అర్థశాస్త్రం
30. మొదటి వార్షిక సర్వీసు ఏ సంవత్సరంలో నిర్వహించారు?
 ఎ) 2010-11 బి) 2011-12
 సి) 2013-15 డి) 2013-14
31. SHG (ఎస్‌హెచ్‌జీ) పూర్తి రూపం?
 ఎ) Self Help Group
 బి) Self Help Grade
 సి) Self Health Group
 డి) Social Health Group
32. IDBI బ్యాంకును ఏ సంవత్సరంలో స్థాపించారు?
 ఎ) 1960 బి) 1962
 సి) 1964 డి) 1948
33. దేవ భూమిగా ప్రసిద్ధి చెందిన ఉత్తరాఖండ్‌లో సేంద్రీయ పద్ధతిలో సాగు చేసిన చిరుధాన్యాలను మొదట ఏ దేశానికి ఎగుమతి చేస్తున్నారు?
 ఎ) యూఎస్ఈ బి) డెన్మార్క్
 సి) స్వీడన్ డి) యూఏఈ
34. జవహర్ రోజ్‌గార్ యోజనను ఎప్పుడు ప్రవేశ పెట్టారు?
 ఎ) 1989, ఏప్రిల్ 28
 బి) 1990, ఏప్రిల్ 14
 సి) 1989, జనవరి 30
 డి) 1988, ఏప్రిల్ 14
35. అసమానత్వం అంటే
 1) సమానత్వం లోపించడం
 2) సామాజిక తారతమ్యం
 3) పంపిణీ లేదా అవకాశం, సేవలు, ప్రయోజనాల తారతమ్యం
 4) అసమానంగా ఉండటం
 ఎ) 1,2 బి) 1, 2, 3
 సి) 2, 3, 4 డి) పైవన్నీ
36. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సమాచార గోడలను ఎన్ని ముఖాలతో నిర్మించాలి?
 ఎ) 1 బి) 2 సి) 3 డి) 4
37. ఐక్యరాజ్యసమితి ఏ సంవత్సరాన్ని అంతర్జాతీయ సూక్ష్మ పరపతి సంవత్సరంగా ప్రకటించింది?
 ఎ) 2010 బి) 2008
 సి) 2006 డి) 2005
38. ప్రపంచంలోనే పశు సంపద అత్యధికంగా కలిగిన దేశం ఏది?
 ఎ) అమెరికా బి) భారతదేశం
 సి) చైనా డి) రష్యా
39. ఆర్థిక సంస్కరణలంటే ఏమిటి?
 ఎ) ఆర్థిక వ్యవస్థలో ఎదురయ్యే ఒడుదొడుకులను తగ్గించడం
 బి) ఆర్థిక వ్యవస్థలో ఉన్న మందగమనాన్ని తొలగించడం
 సి) ఆర్థిక వ్యవస్థలో ఉన్న లోపాలను సవరించడం డి) పైవన్నీ
40. రెండో హరిత విప్లవానికి పిలుపునిచ్చిన ప్రధానమంత్రి ఎవరు?
 ఎ) ఎ.బి. వాజ్‌పేయ్
 బి) మన్మోహన్‌సింగ్
 సి) రాజీవ్ గాంధీ డి) నరేంద్రమోదీ
41. వ్యాట్ (VAT ) విధానాన్ని ఏ సంవత్సరంలో ప్రవేశ పెట్టారు?
 ఎ) 2004 బి) 2005
 సి) 2006 డి) 2007
42. బడ్జెట్ అనే మాట ఏ సంవత్సరం నుంచి అమల్లోకి వచ్చింది?
 ఎ) 1730 బి) 1731
 సి) 1732 డి) 1733
43. ప్రపంచీకరణకు అధికంగా దోహదపడే అంశాలు ఏవి?
 ఎ) ఇంటర్నెట్ బి) రవాణా
 సి) కమ్యూనికేషన్లు డి) పైవన్నీ
44. 'ది ఇండస్ట్రియల్ ఎవల్యూషన్ ఆఫ్ ఇండియా' గ్రంథ రచయిత ఎవరు?
 ఎ) మహల్ నోబిస్ బి) డి.ఆర్.గాడ్గిల్
 సి) డి.పి. థర్ డి) మన్మోహన్ సింగ్
46. ఉపాధి గ్యారంటీ చట్టాన్ని ఏసంవత్సరంలో చేశారు?
 ఎ) 2000 బి) 2004
 సి) 2005 డి) 2006
47. పి.ఎం. కిసాన్ నిధి కార్యక్రమం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది.
 ఎ) 2018, డిసెంబర్ 1
 బి) 2019, జనవరి 1
 సి) 2019, ఫిబ్రవరి 2
 డి) 2019, మార్చి 15

45. ప్రైవేటీకరణను వివిధ దేశాల్లో ఏ విధంగా అమలు చేస్తున్నారో జతపరచండి?

| | |
|---|---|
| ఎ) భారతదేశం | 1) Priortisations |
| బి) ఇంగ్లండ్ | 2) Denationalisation |
| సి) ఆస్ట్రేలియా | 3) Disinvestments |
| డి) బొలీవియా | 4) Destatisation |
| ఇ) బ్రెజిల్ | 5) Industrial Transition |
| ఎఫ్) న్యూజిలాండ్ | 6) Assets Sales Programme |

 ఎ) ఎ-1, బి-2, సి-3, డి-4, ఇ-5, ఎఫ్-6
 బి) ఎ-5, బి-3, సి-2, డి-1, ఇ-4, ఎఫ్-6
 సి) ఎ-3, బి-2, సి-1, డి-5, ఇ-4, ఎఫ్-6
 డి) ఎ-3, బి-2, సి-1, డి-5, ఇ-6, ఎఫ్-4

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-ఎ | 2-బి | 3-సి | 4-బి |
| 5-బి | 6-డి | 7-ఎ | 8-ఎ |
| 9-డి | 10-బి | 11-ఎ | 12-సి |
| 13-డి | 14-ఎ | 15-ఎ | 16-ఎ |
| 17-ఎ | 18-సి | 19-డి | 20-డి |
| 21-సి | 22-బి | 23-బి | 24-బి |
| 25-డి | 26-ఎ | 27-సి | 28-సి |
| 29-సి | 30-ఎ | 31-ఎ | 32-సి |
| 33-బి | 34-ఎ | 35-డి | 36-బి |
| 37-సి | 38-బి | 39-డి | 40-బి |
| 41-సి | 42-డి | 43-డి | 44-బి |
| 45-సి | 46-డి | 47-ఎ | |

పానుగంటి కేశవ రెడ్డి
రచయిత
వైష్ణవి పబ్లికేషన్స్
గోదావరిఖని
9949562008

